క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గృహ సందర్శన



పెనుగంచిప్రోలు: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో గురువారం గృహ సందర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారుల గృహాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషా రాణి సందర్శించారు. ఈ సందర్భంగా తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యతను ఉషా రాణి వివరించారు. ఆరు నెలల వరకు తల్లి పాలు, 24 నెలల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది రాఘవప్రభ, సుజాత, ఎం.ఎస్.కె.నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వర నగర్ సాయి బాబా ఆలయంలో అమావాస్య గురువారం నేపథ్యంలో పలు విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునే బాబాకు పంచామృత అభిషేకాలు చేశారు. అనంతరం సామూహిక పూజా కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.

ఘనంగా హిందీ దివస్ వేడుకలు



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో గురువారం హిందీ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి.ఉమేష్‌బాబు మాట్లాడుతూ.. హిందీ రాజభాష అని తెలిపారు. ప్రతి ఒక్కరు తెలుగు, ఇంగ్లిషుతో పాటు హిందీపై పట్టు సాధించాలని సూచించారు. భరతమాత, మీరాబాయ్, కబీర్, తులసీదాస్ గొప్ప తనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం హిందీ బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వార్డెన్ చదల శ్రీనివాసరావు, హిందీ ఉపాధ్యాయుడు భాస్కరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందర్లపాడు మండలంలో..

చందర్లపాడు(నందిగామ టౌన్): మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తోటరావులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చందర్లపాడు వాసిరెడ్డి హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు పాటలు, పద్యాలు, చిన్న చిన్న స్కిట్‌లు, పద్య భావాలు తదితర అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వి.సుబ్రహ్మణ్యం, సుధాకర్, రోహిణి, శ్రీలత, అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

అమ్రితసాయిలో హిందీ డే

పరిటాల(కంచికచర్ల): స్థానిక అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం హిందీ డే జరిగింది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, విజయవాడ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శశిధర్ తెలిపారు. జిల్లా యువజన సర్వీస్ అధికారి సుంకర రాము మాట్లాడుతూ.. యువత తెలుగు, ఆంగ్లభాషతో పాటు హిందీ లోనూ పట్టు సాధించాలని సూచించారు. అనంతరం హిందీ భాషలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



నిరుపేదల సంక్షేమమే లక్ష్యం

ప్రభుత్వ విప్ ఉదయభాను



చిల్లకల్లులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీచేస్తున్న ఉదయభాను



కొత్తగా మంజూరైన పింఛన్‌ను అందిస్తున్న సామినేని వెంకటకృష్ణప్రసాద్

వత్సవాయి: రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ.. గతంలో పింఛన్లు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇప్పుడు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మండలంలో 467 మందికి నూతన పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో విమలాభాను మండలంలోని వలంటీర్లను సత్కరించారు. అనంతరం స్త్రీనిధి రుణాల చెల్లింపులను సులభం చేసేందుకు పేటీఎం మిషన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సీతమ్మ, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, వైఎస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, కొలికపోగు వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు రంగిశెట్టి ముత్తయ్య, సర్పంచులు పాదిలి లక్ష్మీనారాయణ, కొట్టి నగేష్, గుడేటి శారమ్మ, నేలవెల్లి వెంకటప్పయ్య, వడ్డే పరమయ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు గుత్తా శంకరరావు, ఎంపీడీఓ సీహెచ్ చిన్నారావు, వత్సవాయి పంచాయతీ కార్యదర్శి షేక్ ఇమామ్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ నాయకుడిలా కాకుండా మానవతా వాదిలా కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫేజ్–2 కింద కొత్తగా మంజూరైన 340 పింఛన్లను లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ పాలన పేదలకు స్వర్ణయుగమన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం సగటున నెలకు ఖర్చు చేసింది రూ.400 కోట్లు మాత్రమేనని గుర్తుచేశారు. 2023 జనవరి నుంచి పింఛన్ల కోసం నెలకు రూ.1800 కోట్ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో 1,847 మందికి కొత్తగా పింఛన్‌లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. డీఆర్‌డీఏ పీడీ సునీత, ఎంపీడీఓ రమేష్‌బాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్ గౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల, నాయకులు బజారు సాయి, సయ్యద్ షాబుద్దీన్, కాసరగడ్డ సీతమ్మ, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

పెన్షన్లలో పారదర్శకత

జగ్గయ్యపేట అర్బన్: సామాజిక పింఛన్లకు లబ్ధిదారుల ఎంపిక, నగదు పంపిణీలో పారదర్శకతను చూపించింది జగనన్న ప్రభుత్వం మాత్రమేనని వైఎస్సార్ సీపీ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని 8, 23, 24 వార్డుల్లో నూతనంగా మంజూరైన 26 పెన్షన్లను ఆయా సచివాలయాల్లో లబ్ధిదారులకు ఆయన గురువారం పంపిణీచేశారు. పట్టణంలో కొత్తగా 263 పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. కౌన్సిలర్లు సాధు పాటి రాజు, దువ్వల రామకృష్ణ, నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దవరం గ్రామంలో..

నందిగామ: అర్హతే ప్రామాణికంగా పింఛన్‌లు అందజేస్తున్నామని రాష్ట్ర ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దవరం గ్రామంలో కొత్తగా మంజూరైన 54 మంది లబ్ధిదారులకు గ్రామంలోని సచివాలయం వద్ద గురువారం సాయంత్రం పింఛన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గండేపల్లిలో పింఛన్ల పంపిణీ

కంచికచర్ల: మండలంలోని గండేపల్లి గ్రామంలో 17 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లను సర్పంచి బొక్కా రవికుమార్(ఏసోబు) గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల బతుకుల్లో వెలుగులు నింపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. ఉపసర్పంచి బి.వెంకట సుబ్బారావు, మాజీ ఉప సర్పంచి కె.రంగారావు, నాయకులు పులిపాటి రామారావు, ఈదర విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి జిల్లేపల్లి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నందిగామ: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించనుందని పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కాలేజీలో పదో తరగతి, ఆపై విద్యార్హత గల యువతీ యువకులకు ప్రత్యేక శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. రెండు నెలలపాటు అసోసియేట్ డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కూడా కల్పిస్తామని వివరించారు. పూర్తి వివరాలకు 89199 51682 సెల్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన

ప్రభుత్వ విప్ ఉదయభాను



సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. స్థానిక 30వ వార్డు పరిధిలోని డీవీఆర్ నగర్, కోదాడ రోడ్డు, మైహోమ్ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఉదయభాను ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను, వారు పొందిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బ్రోచర్లు అందజేశారు. ప్రజల సమస్యలను సావధానంగా ఆలకించి, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి వాటిని తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలి పారు. ఏ ఒక్క కుటుంబం ఇబ్బంది పడకూడదని భావించి, అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని తెలిపారు. హామీ ఇవ్వని అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించిన ఘనత ముఖ్యమంత్రిది అని వివరించారు. అనంతరం 30వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, ఆకుల శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్లు పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రామయ్య, వార్డు నాయకులు నర్సింశెట్టి శ్రీను, మీసాల రవి కుమార్, ఉలవలపూడి అప్పారావు, నాగవరపు రామ్మూర్తి, జలీల్, బాలకృష్ణ, పండరీనాథ్, పులిపర్తి సంసోను, రాము, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం

జగ్గయ్యపేట అర్బన్: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం పేరుతో పోషణ కిట్‌లను అందజేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక 14వ సచివాలయం సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉదయభాను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను గర్భిణులు, బాలింతలకు అందజేశారు. ఉదయభాను మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలను ఇస్తోందన్నారు. పేదరికంతో గర్భిణులు పోషకాహారం తీసుకోకపోవడంతో రక్తహీనతకు గురవుతున్నారని, వారికి పుట్టిన బిడ్డలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం అదనపు పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించి వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, కౌన్సిలర్లు పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రావు, దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

గాడిచర్లకు ఘన నివాళి

కంచికచర్ల: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ నాయకుడు గాడిచర్ల హరిసర్వోత్తమ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు అల్లూరు రామచంద్రుడు మాట్లాడుతూ.. హరిసర్వోత్తమ రాజకీయ నాయకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, పత్రికా రచయితగా, సాహితీ కళాకారుడిగా సేవలు అందించారని కొనియాడారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

జుజ్జూరు(వీరులపాడు): మండలంలోని జుజ్జూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తామని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ గురువారం తెలిపారు. 14 నుంచి 17 ఏళ్ల లోపు విద్యార్థినులను సీనియర్ జట్లుగా, 14 ఏళ్లలోపు వారిని జూనియర్ జట్లుగా విభజించి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టెన్నికాయిట్, షటిల్, బ్యాడ్మింటన్, త్రోబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన వారు నియోజకవర్గ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. క్రీడాకమిటీ కోఆర్డినేటర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్. వేదికపై ఎమ్మెల్యే జగన్‌మోహనరావు తదితరులు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక శ్రీకరం కల్యాణ మండపంలో గురువారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గస్థాయి కార్యక్రమం జరిగింది. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు, అరుణకుమార్ మాట్లాడుతూ.. నిరుపేదలకు ఉన్నత విద్య, మెరుగైన వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఇప్పటికే 70 శాతం పూర్తయిందని పేర్కొన్నారు. మిగిలిన 30 శాతం రానున్న రెండు నెలల్లో పూర్తిచేస్తామని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగనన్న సైన్యం సిద్ధంగా ఉండాలని జగన్‌మోహనరావు, అరుణకుమార్ పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా పనిచేసి పార్టీకి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, ఎంపీపీ మలక్ బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, అమర్లపూడి కీర్తిసౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పార్టీ నాయకులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వేమా సురేష్‌బాబు, ఆవుల రమేష్‌బాబు, నన్నపనేని నరసింహారావు, కందుల నాగేశ్వరరావు, కోటేరు ముత్తారెడ్డి, బొల్లినేని శ్రీనివాసరావు, పారుపల్లి హరిబాబు, మన్నం దాసు, చింతా రవీంద్రనాద్, బుగ్గినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల భాగస్వామ్యంతో మంచి ఫలితాలు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



జుజ్జూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జుజ్జూరు(వీరులపాడు): వ్యవస్థల్లో సామాన్యులను వీలైనంత ఎక్కువ సంఖ్యలో భాగస్వాములను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించొచ్చని గ్రహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జుజ్జూరు గ్రామంలో గురువారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, వాటి ద్వారా వారికి చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లు అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ.. మానవాభివృద్ధే అసలైన అభివృద్ధి అని చాటిన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారనడానికి మండల కేంద్రం మార్పు నిదర్శనమని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో మరోసారి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తిసౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, వైస్ ఎంపీపీ నాగుల్‌మీరా, సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, నాయకులు షేక్ జయాలుద్దిన్, రమావత్ రాము, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

ప్రజా వేదికలో పీడీ సునీత



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సునీత

చిల్లకల్లు(జగ్గయ్యపేట): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ సునీత పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక గురువారం జరిగింది. ఈ సందర్భంగా పీడీ సునీత మాట్లాడుతూ.. గ్రామాల్లో కూలీల వలసలు నివారించాలన్నదే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యమన్నారు. వలస కూలీలను గుర్తించి గ్రామాల్లోనే పనులు కల్పించేలా ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తించిన పనులను కూలీలు సక్రమంగా నిర్వహించేలా పర్యవేక్షించడంతో పాటు మస్టర్‌లు వేయడం, ప్రభుత్వం నుంచి వచ్చే వేతనాలు వారి బ్యాంక్ ఖాతాల్లో జమవుతున్నదీ లేనిదీ చూడాలన్నారు. మండలంలోని 19 గ్రామాల్లో 2022–23కు సంబంధించి పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో రూ.15.26 కోట్ల ఉపాధి హామీ పనులు పనులు జరిగాయని తెలిపారు. ఈ పనులకు సంబంధించి ఇటీవల ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ సభలు నిర్వహించామని పేర్కొన్నారు. పలు గ్రామాల్లో రూ.3.10 లక్షలు రికవరీ చేయాలని తొలుత నిర్ణయించినా, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం రూ.40 వేలను మాత్రమే రికవరీ చేశామని చెప్పారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, ఎస్‌ఆర్‌పీ సింహాద్రి, ఏపీడీ మణికుమార్, అంబుడ్స్‌మన్ ఇమ్మానియేల్ రాజు, ఎంపీడీఓ రమేష్‌బాబు, ఏపీఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

పరిటాల(కంచికచర్ల): గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. ఆ నిధులను గ్రామాభివృద్ధి కోసం సద్వినియోగం చేయాలని సూచించారు. పరిటాల గ్రామంలో ఇటీవల ఎమ్మెల్యే నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దృష్టికి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జగన్‌మోహనరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిటాల గ్రామంలో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూ.43 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.23 లక్షలను ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ కేటాయించారని గుర్తుచేశారు. సర్పంచి యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు షేక్ గౌసియా, కర్ల రాధిక, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ మార్త రజిని, నాయకులు చింతా రవీంద్రనాథ్, వేముల శ్రీకర జీవరాజు, యద్దనపూడి విజయారావు, వేముల నాగరాజు, కర్ల రామకృష్ణ, జాన్‌బాబు పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పౌష్టికాహార మాసోత్సవాలు

కె.అగ్రహారం(జగ్గయ్యపేట): గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని చిల్లకల్లు ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీభార్గవి సూచించారు. గ్రామంలోని అంగనవాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సీడీపీఓ మాట్లాడుతూ.. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేత

ధర్మవరప్పాడుతండ(జగ్గయ్యపేట): గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో గురువారం పేరెంట్స్ కమిటీ చైర్మన్ తావురియా విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఎంఈఓ చిట్టిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు జగనన్న పాలవెల్లువ రుణమేళా

నవాబుపేట(పెనుగంచిప్రోలు): మండలంలోని నవాబుపేట గ్రామంలో శుక్రవారం జగనన్న పాలవెల్లువ పథకానికి సంబంధించి పాడి రైతులకు రుణమేళా నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి అనిల్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. మండలంలోని నవాబుపేట, కొణకంచి, ముండ్లపాడుకు చెందిన వైఎస్సార్ చేయూత లబ్ధిదారులు, డ్వాక్రా మహిళలు, ఔత్సాహిక పాడి రైతులు కార్యక్రమంలో పాల్గొని రుణాలు పొందవచ్చని సూచించారు.